క్లుప్తంగా

సాయిబాబాకు పూజలు



బాబాకు పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే తలారి, జీవీ, తదితరులు

ద్వారకాతిరుమల: మండలంలోని తిమ్మాపురం లో శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయ ప్రథమ వార్షిక వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. అందులో పాల్గొన్న గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, పార్టీ నియోజకవర్గ పరిశీ లకులు గన్నమని వెంకటేశ్వరరావు(జీవీ), రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు ముందుగా బాబాకు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన భారీ అన్నసమారాధనలో పాల్గొని అన్నప్రసా దాన్ని స్వీకరించారు. గ్రామానికి చెందిన బోళ్ల శ్రీను, వాసిరెడ్డి నరసింహారావుల ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఎర్రగొల్ల రజని, జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్, పోల్కంపల్లి అనీల్ పాల్గొన్నారు.

స్వీటీ సెలెనాకు సాహిత్య రత్న అవార్డు



అవార్డుకు ఎంపికైన సెలెనా

జంగారెడ్డిగూడెం: పట్టణానికి చెందిన కొప్పర్తి స్వీటీ సెలెనా 'సాహిత్య రత్న' జాతీయ అవార్డుకు ఎంపిక య్యారు. ఈ మేరకు హైదరా బాద్‌లో జరిగిన కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమీ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ విజయలలిత, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎం గౌతమ్ ఎంపిక ధ్రువీకరణ పత్రాన్ని స్వీటీ సెలెనాకు అందజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ స్వీటీ సెలెనా రాసిన 'కులం, కులం', 'సమాజంలో సమానత్వం', డాక్టర్ బాబా సాహెబ్ ఆలోచనలు' తదితర కవి తలను పరిగణలోకి తీసుకుని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కమిటీ సాహిత్య రత్న నేషనల్ అవార్డుకు ఎంపిక చేశారన్నారు. ఫిబ్రవరి 11న తిరుపతిలో జరిగే సౌత్ ఇండియన్ నేషనల్ కాన్ఫరెన్స్‌లో అవార్డు ప్రదానం చేయడం జరుగుతుందని వివరించారు.

ఈవీఎంలపై అవగాహన

పోలవరం రూరల్: స్థానిక తహసీల్దార్ కార్యాల యంలో సోమవారం ఈవీఎంలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎలక్షన్ కమిషన్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈవీఎంల పని తీరుపై తహసీల్దార్ బి.సుమతి ప్రజలకు వివ రించారు. ఓటు వేసే విధానంపై, ఓటర్ల జాబితా తయారీపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన

కొయ్యలగూడెం: ఓటర్ల అవగాహన కార్య క్రమం సోమవారం సరిపల్లి గ్రామ సమీపంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన తహ సీల్దార్ పాసం నాగమణి ఎంవీఆర్ స్కూల్లో హైస్కూల్ స్థాయి విద్యార్థులకు ఓటర్ల నమోదు విధానం, ఓటు ఆవశ్యకత గురించి అవగాహన కల్పించారు. స్కూల్ ప్రిన్సిపాల్ రవి మహేష్, కరస్పాండెంట్ అంచెల ఆధ్వ ర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

మద్ది అంజన్నకు పూజలు

జంగారెడ్డిగూడెం రూరల్: గురవాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి వారి క్షేత్రంలో జరుగు తున్న కార్తీక మాస మహోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారికి లక్ష తమలపాకులతో లక్షార్చన పూజలు నిర్వహించారు. ఆలయ అర్చ కులు, పండితులు స్వామి వారికి పూజా కార్యక్ర మాలను జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఉసిరి చెట్ల కింద కార్తీక దీపారాధనలు చేశారు. హను మాన్ చాలీసా పారాయణ చేశారు. ఆలయ ఈవో ఆకుల కొండలరావు, ఆలయ పర్యవేక్ష కులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావు కార్య క్రమాలను పర్యవేక్షించారు.

ఆడుదాం ఆంధ్ర విజయవంతం చేద్దాం

చింతలపూడి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ డా బి.రాంబాబు నాయక్, జెడ్పీటీసీ ఎం నీరజా సుధాకర్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద సోమవారం క్రీడా కారులకు క్రీడా కిట్లను అందచేశారు. ఎంపీడీఓ మురళీకృ ష్ణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ విపత్తుగా ప్రకటించాలి

జంగారెడ్డిగూడెం: మిచాంగ్ తుపానును జాతీయ విపత్తుగా ప్రకటించి పంటలు నష్టపో యిన రైతులను ఆదుకోవాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జంగారెడ్డిగూడెం డివిజన్ కమిటీ కోరింది. ఈ మేరకు సోమవారం కమిటీ ఆధ్వ ర్యంలో జంగారెడ్డిగూడెం ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు.

అన్నసమారాధన

బుట్టాయగూడెం: కార్తీకమాసం సందర్భంగా మండలంలోని రెడ్డిగణపవరం చెరువు గట్టుపై ఉన్న కట్టా మహాలక్ష్మమ్మ గుడి వద్ద సోమవారం అన్నసమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వ హించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. రామన్నగూడెం లో సీతారామస్వామి దేవస్థానం కమిటీ పావెల వీరకృష్ణ, భక్తుల దివ్యనిధి సహాయంతో అన్నస మారాధన నిర్వహించారు.

ప్రభుత్వం రైతులను అన్ని విధాలా ఆదుకుంటుంది

- పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు
- వేలేరుపాడు మండలంలో గడపగడపకు మన ప్రభుత్వం



ఊటగుంపు గ్రామానికి కాలినడకన వాగు దాటుతూ వెళుతున్న ఎమ్మెల్యే బాలరాజు



కామవరపుకోట మండలం గొల్లగూడెంలో సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న చింతలపూడి ఎమ్మెల్యే ఎలీజా

వేలేరుపాడు: సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పరిపాలన చేస్తోందని పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. మండలం లోని రామవరం, ఇప్పలగుంపు, జీడిగుంపు, ఫూట గుంపు, ఐదయ్‌నగర్ గ్రామాల్లో ఆదివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిం చారు. ఎమ్మెల్యే బాలరాజు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తుపాను కారణంగా రేపాకగొమ్ము, తాటికూరుగొమ్ము గ్రామాల్లో దెబ్బ తిన్న మిర్చి, శనగ, వరి పంటలను పరిశీలించారు. ఊటగుంపు గ్రామానికి కాలినడకన కాలువలు దాటుతూ ఎమ్మెల్యే పర్యటించి సమస్యలు తెలు సుకున్నారు. రామవరం గ్రామ పంచాయతీ మల్లారం గ్రామంలో రూ.25 లక్షల నిధులతో వాటర్ ట్యాంకు నిర్మాణానికి ఎమ్మెల్యే బాలరాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టపోయిన రైతులను ఆదుకుం టామని భరోసా ఇచ్చారు. తుపాను బాధితులు అధైర్యపడవద్దని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అన్ని విధాలా ఆదుకుంటారని ఎమ్మెల్యే అన్నారు. ఫోన్ ద్వారా జిల్లా కలెక్టర్‌కి రైతుల సమస్యలను వివరించారు. పంటనష్టం సర్వే చేసి రైతులను ఆదుకునే దిశగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బాలరాజు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

పేదల సంక్షేమమే జగనన్న లక్ష్యం

పేదల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన చేస్తున్నారని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకా లతో ప్రతి ఇంటా లబ్ధి చేకూరిందన్నారు. పాదయాత్రలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల కష్టాలు, సమస్యలు తెలుసుకున్నారని, అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తూ వచ్చార న్నారు. పేదలకు నవరత్నాల పథకాలు ఎంతో చేదోడుగా నిలిచాయని ఎమ్మెల్యే బాలరాజు అన్నారు. అలాగే విద్య, వైద్య, వ్యవసాయ రం గాల అభివృద్ధిపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. సచివాలయ, వలంటీర్ల వ్యవస్థ ద్వారా అనేక మంది నిరుద్యోగు లకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు, ప్రజల వద్దకే సంక్షేమ పాలనను ప్రభుత్వం తీసు కొచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గుజ్జా రామలక్ష్మీ, ఎంపీపీ వి.లక్ష్మీ దేవి, ఎంపీటీసీ కొమ్మరరాజు రాంబాబు, తహసీల్దార్ ఎలీషా, ఎం పీడీవో మూర్తి, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, కామినేని వెంకటేశ్వర్లు, గుద్దేటి భాస్కర్, కౌలూరి సత్తిరాజు, సర్పంచ్‌లు కట్టి ఉద య్ కిరణ్, పిట్టా ప్రసాద్, కోఆప్షన్ మెంబర్ షౌకత్ హుస్సేన్ పాల్గొన్నారు.

జగన్ పాలలోనే అన్ని వర్గాలకు లబ్ధి

కామవరపుకోట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి పాలనలో కుల, మత రాజకీయాలకు అతీతంగా అర్హులైన అన్ని వర్గాలకు లబ్ధి చేకూరిం దని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. సోమవారం ఉప్పలపాడు పంచాయతీ గొల్లగూడెం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, చేసిన మేలు గూర్చి ఎలీజా ఇంటింటికి వెళ్లి గ్రామస్తు లకు వివరించారు. ఇంకా ఎవరైనా అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అందకుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. గ్రామంలోని లబ్ధిదారు లకు ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల బుక్‌లెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎలీజా మాట్లాడుతూ గత టీడీపీ పాలనలో ఆ పార్టీ వారికే లబ్ధి చేకూరేదని, దీంతో రాష్ట్రం అభి వృద్ధికి నోచుకోక ప్రజలు ఇబ్బందులు పడే వారన్నారు. పాదయాత్రలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజల ఇబ్బందులను గమనించి అధికారం లోకి వచ్చాక కుల, మత, రాజకీయాలు చూడకుం డా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అం దించారన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో రానున్నది జగన్ ప్రభంజనమే అని, వైఎస్ జగన్ పాలనే మరలా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెస్తుందని ఎమ్మెల్యే ఎలీజా ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ మిడతా రమేష్ బాబు, ఉప్పలపాడు గ్రామ సర్పంచ్ ఉద్దండ ధనలక్ష్మి శ్రీనివాస్, రాష్ట్ర క్రిస్టి యన్ ఫైనాన్స్ డైరెక్టర్ పందు జగదీష్, వైఎస్సా ర్‌సీపీ నాయకులు రాయంకుల సత్యనారాయణ, కనికెళ్ళ ఏసుపాదం, జిల్లా మహిళా విభాగం సభ్యులు సాయిల స్వాతి, గృహ సారథులు, మం డల కన్వీనర్లు పాల్గొన్నారు.

13న డయల్ యువర్ డీఎం

జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం ఏపీఎస్ ఆర్టీసీ డిపో నందు బుధవారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జంగారెడ్డి గూడెం డిపో మేనేజర్ గంగాధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగారె డ్డిగూడెం, పరిసర ప్రాంత ప్రజలు పాల్గొని ప్రయాణ సంబంధిత సమస్యలు, బస్టాండ్‌లో ఏర్పాటు చేయాల్సిన సదుపాయాలు, ఇతర సమ స్యలు, సలహాలు తెలియజేయాలని కోరారు. తమ అభిప్రాయాలు తెలియజేసేందుకు 99592 25489 నంబరుకు ఫోన్ చేయాలని తెలిపారు.

శ్రీనివాసపురంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

జంగారెడ్డిగూడెం రూరల్: మండలంలోని శ్రీనివాస పురంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్ర మాన్ని నిర్వహించారు. జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, సర్పంచ్ యడ్లపల్లి రాధిక, ఉప సర్పంచ్ పోల్నాటి శ్రీనివాసరావు, ఎంపీడీవో కె. విజయ్ ప్రసాద్ చేతుల మీదుగా లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్లు అం దజేశారు. చిన్నారులకు అన్నప్రాసన, గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఎంపీడీవో కె. విజయ్ ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులు సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఎంపీటీసీ జుజ్జవరపు తాతారావు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాలో 15 మంది ఉద్యోగాలకు ఎంపిక



జాబ్‌మేళాలో మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి శ్రీనివాసరావు

చింతలపూడి: నిరుద్యోగ యువత జాబ్‌మేళాలను వినియోగించుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శ్రీనివాసరావు కోరారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం జాబ్‌మేళా నిర్వహించారు. విశాఖపట్టణానికి చెందిన దివీస్ లేబరేటరీస్ కంపెనీ ప్రతినిధులు జాబ్‌మేళాలో పాల్గొన్నారు. ఇంటర్వ్యూలకు డిగ్రీ, ఐటీఐ ఉత్తీర్ణత సాధించిన 31 మంది నిరుద్యోగులు హాజరుకాగా 15 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేసినట్లు కంపెనీ ప్రతినిధి ఎ.రాజేష్ తెలిపారు. కార్యక్రమంలో కళా శాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డా బి.లవకుశ, వైస్ ప్రిన్సి పాల్ ఎస్‌జేకే నరేంద్రకుమార్, అధ్యాపకులు డా ఏవీఆర్ కుమార్, ,డి.శంకర్ పోలయ్య, పి.కల్పన, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ.లక్ష విరాళం



దాతకు విరాళం బాండ్ పత్రాన్ని అందిస్తున్న దృశ్యం

ద్వారకాతిరుమల: శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్ట్‌కు ఒక భక్తురాలు సోమవారం రూ.1,00,116 విరాళం గా అందజేశారు. భీమడోలుకు చెందిన ఉనికిలి రాఘవమ్మ ముందుగా కుటుంబ సభ్యులతో కలసి స్వామి, అమ్మవార్లను దర్శించారు. అనంతరం ఈ విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమచేశారు. ఈ సందర్భంగా దాతకు ఆలయ ఏఈఓ మెట్టపల్లి దుర్గారావు విరాళం బాండ్ పత్రాన్ని అందించారు.

పలు అభివృద్ధి పనుల ప్రారంభం



బుట్టాయగూడెం రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఎలీజా

జంగారెడ్డిగూడెం: రూ.20 కోట్లకు పైబడి అభివృద్ధి కార్యక్రమాలు జంగారెడ్డిగూడెంలో నిర్వహించామని ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా అన్నారు. సోమవారం ఆయన పట్టణంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల్లో పాల్గొన్నారు. పట్టణంలో రూ.2.32 కోట్లతో నిర్మించిన 8 సీసీ రోడ్లను ప్రారంభించడంతో పాటు, ప్రధాన రహదారి అయిన స్థానిక పాట్టి శ్రీరాముల విగ్రహం నుంచి బైపాస్‌రోడ్డు ఉన్న బుట్టాయగూడెం రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం జరి గిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎలీజా మాట్లాడుతూ అందరిలా కాకుండా ముందుగా రోడ్లు వేసి ఆ తరు వాత ప్రారంభించినట్లు చెప్పారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటిం టికి తిరిగిన సమయంలో ప్రజలు తాము ఎదుర్కొం టున్న ఇబ్బందులు తెలియజేశారన్నారు. వారి విన్నపాలను అర్థం చేసుకుని, మున్సిపల్ నిధులతో పాటు, గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా కేటా యించిన నిధులను జోడించి రూ.2.32 కోట్లతో 8 రోడ్లు నిర్మించడం జరిగిందన్నారు. అలాగే ఎంతో కాలంగా ఇబ్బందులు పడుతున్న పట్టణంలోని బుట్టాయగూడెం రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. గతంలో ఈ రోడ్డును నిర్మించిన ప్పటికీ, సదరు రోడ్డు వేసిన చోట నేలతీరు సరిగి లేక పోవడంతో రోడ్డు దెబ్బతిందన్నారు. మున్సిపల్ కౌన్సిల్ రూ.1.70 కోట్లతో రోడ్డు నిర్మించేందుకు నిర్ణ యించిందన్నారు. దీనిలో రూ.1.10 కోట్లతో బీటీ రోడ్డు, రూ.60 లక్షలతో సిమెంట్ రోడ్డు వేయ నున్నట్లు చెప్పారు. బీటీ రోడ్డు టెండర్లు పూర్తి కాగా, అగ్రిమెంట్ స్టేజ్‌లో ఉందని, త్వరలోనే రోడ్డు నిర్మాణం పూర్తిచేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి, వైస్ చైర్మన్‌లు కం చర్ల వాసవీరత్నం, ముప్పిడి అంజి, వైఎస్సార్ సీపీ పట్టణ కమిటీ అధ్యక్షుడు చిటికెల అచ్చిరాజు, పార్టీ జిల్లా యూత్ అధ్యక్షుడు పడమటి గిరిబాబు గౌడ్, మేడవరపు విద్యాసాగర్, బత్తిన చిన్న, సచివాలయ కన్వీనర్ చనమాల శ్రీనివాస్, గూఢపాటి రాధాకృష్ణ, చిప్పాడ వెంకన్న, షేక్ అమీర్, మహ్మద్ హఫీజ్, గెద్దాడ శ్రీను, తల్లాడ సంజయ్, కాగితాల రామా రావు, గంజి వినోద్, కౌన్సిలర్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పారదర్శకంగా నష్టం అంచనా వివరాలు సేకరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ వెంకటలక్ష్మి

లింగపాలెం: తుపానుకు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని ఎం పీపీ మునునూరి వెంకటలక్ష్మి అన్నారు. స్థానిక మం డల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ వెంక టలక్ష్మి అధ్యక్షతన సోమవారం సర్వసభ్య సమా వేశం జరిగింది. భారీ వర్షాలకు రైతులకు జరిగిన పంటనష్టాలను ఎంపీటీసీలు మేకల రాజ్యలక్ష్మి, సీహెచ్ శివాజీ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఎంపీపీ మాట్లాడుతూ పారదర్శకంగా పంట నష్టం అంచనా వివరాలు సేకరించాలని, నష్టపో యిన ప్రతి ఒక్క రైతు పంట వివరాలను నమోదు చేయాలని అధికారులకు ఆదేశించారు. నష్టపో యిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందజే యనున్నట్లు ఈమె చెప్పారు. అనంతరం గ్రామా లలో అభివృద్ధి, సంక్షేమ పథకాలతపై అధికా రులతో ఎంపీపీ సమీక్షించారు. వైస్ ఎంపీపీ మట్టా సురేష్ మాట్లాడుతూ మండల పురోభివృద్ధికి వైఎ స్సార్ సీపీ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ సమావేశంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల పరిపాలనాధికారి జి మణికుమారి, తహసీల్దార్ మురళీకృష్ణ, ఏవో కె మురళీకృష్ణ, పలుశాఖల అధి కారులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న రోడ్డు మరమ్మతులకు ఆదేశం



దెబ్బతిన్న రహదారిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బాలరాజు

బుట్టాయగూడెం(జీలుగుమిల్లి): మిచాంగ్ తుపాను ప్రభావంతో దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతు పనులు చేపట్టేలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు తెలిపారు. జీలుగుమిల్లి మండలం పి.అం కంపాలెం నుంచి చల్లవారిగూడెం వెళ్లే రహదారి ఇటీ వల వర్షాలకు కొట్టుకుపోయింది. ఈ రోడ్డును సోమవారం ఎమ్మెల్యే బాలరాజు పరిశీలించారు. అనంతరం ఆర్అండ్‌బీ డీఈ సీహెచ్ హరికృష్ణతో ఫోన్‌లో మాట్లాడి రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేపట్టాలని ఆదేశించారు. అనంతరం ఆయన విలే కర్లతో మాట్లాడుతూ పి.అంకంపాలెం నుంచి కొరు టూరు నిర్వాసిత కాలనీ 2.2 కిలోమీటర్ల వరకూ బీటీ రోడ్డు నిర్మాణానికి సుమారు రూ.2 కోట్ల నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. ఈ పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియ జరుగుతుందని త్వర లోనే పనులు పూర్తయ్యేలా కృషి చేస్తామని చెప్పారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చందాప్రసాద్, సర్పంచ్ బుద్ధా జగ్గారావు పాల్గొన్నారు.

పోలవరం రూరల్: తుపాను ప్రభావంతో దెబ్బతిన్న పంటల వివరాలు సేకరిస్తున్న సర్వేను మండల వ్యవ సాయ సలహామండలి చైర్మన్ దత్తి రాంబాబు, మం డల వ్యవసాయ శాఖాధికారి ఎం.రాంబాబు క్షేత్రస్థా యిలో పరిశీలన జరిపారు. ఈ నెల 18వ తేదీ వరకు ఎన్యుమరేషన్ చేసి గ్రామసభలు నిర్వహించి, రైతులకు తుది జాబితాను వివరించి ఉన్నతాధికారు లకు నివేదిస్తామని ఏవో తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనే రావాలి



కామవరపుకోట: సచివాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కొయ్యలగూడెం: యర్రంపేటలో వైఎస్సార్ సీపీ పతాకావిష్కరణ నిర్వహిస్తున్న దృశ్యం



చింతలపూడి: యర్రంపల్లిలో సంక్షేమ పథకాల డిస్‌ప్లేను ఆవిష్కరిస్తున్న దృశ్యం

చింతలపూడి: రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొన సాగాలంటే మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్య మంత్రిగా గెలిపించుకోవాలని సర్పంచ్ కొమ్ము ఆగ్నేసు అన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం మండలంలోని యర్రంపల్లి సచివాలయంలో సర్పంచ్ కొమ్ము ఆగ్నేసు అధ్యక్షతన సోమవారం జరిగింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం సం క్షేమ పథకాలు అందించినట్లు ఈ సందర్భంగా ఆమె తెలిపారు. సంక్షేమ పథకాల డిస్‌ప్లేను ప్రారం భించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జంగా చెన్న కేశవరెడ్డి, ఈఓపీఆర్డీ విక్టర్ బాబు, కార్యదర్శి ముర ళీకృష్ణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కామవరపుకోట: దేశంలోని రాష్ట్రాలన్నీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన వైపే చూస్తు న్నాయని ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి, జెడ్పీటీసీ కడిమి రమేష్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మిడతా రమేష్ బాబు అన్నారు. సోమవారం కామవరపుకోట సచివాలయం-1 పరి ధిలో ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలంటే.. కార్య క్రమం నిర్వహించారు. ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించి, గ్రామానికి అందించిన సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ప్రారంభించారు. మాజీ ఏఎంసీ చైర్మన్ మేడవరపు అశోక్ శ్రీనివాస్, సర్పం చ్ కరిపోతు అనూష, ఉప సర్పంచ్ మేడూరు రం గబాబు, సొసైటీ చైర్మన్ సాయినా కనకరాజు, వైస్ ఎంపీపీ తమ్మిశెట్టి గిరిజ, ఎంపీటీసీ బొల్లు వెంకట సత్యనారాయణ, రాష్ట్ర ముతరాజు సంఘ డైరెక్టర్ చిక్కాళ్ళ శ్రీను, పాల్గొన్నారు.

యర్రంపేటలో...

కొయ్యలగూడెం: యర్రంపేట గ్రామంలో సోమవారం పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహిం చారు. గ్రామ కమిటీ కన్వీనర్ చింతలపూడి కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు హాజరై వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పని తీరును వివరించారు. పార్టీ మండల అధ్యక్షుడు గొడ్డటి నాగేశ్వరావు, జిల్లా సోషల్ మీడియా కన్వీ నర్ చిక్కాల దుర్గాప్రసాద్, మండల కోఆప్షన్ సభ్యులు ఎస్‌కే బాజీ, మండల ఎస్సీ సెల్ దూల పల్లి కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తు మార్గాన్ని అనుసరించాలి



నూతన ఆర్‌సీఎం చర్చ్‌ను ప్రారంభిస్తున్న బిషప్ పొలిమెర జయరావు

చింతలపూడి: ప్రతి ఒక్కరూ క్రీస్తు మార్గాన్ని అనుస రించాలని ఏలూరు పీఠాధిపతి(బిషప్) పొలిమెర జయరావు అన్నారు. మండలంలోని పొనుకు మాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆర్‌సీఎం చర్చ్‌ను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన క్రైస్తవ భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తూ క్రీస్తు బోధనలు అనుసరణీయమని అన్నారు. క్రైస్తవ వాక్యంలోని దివ్య సందేశాలను భక్తులు గ్రహించి పరివర్తనతో ముందుకు సాగా లన్నారు. అనంతరం బిషప్ జయరావును గ్రామ స్తులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో విచారణ గురువులు కొజు ఏసురత్నం, పలువురు గురువులు, పాస్టర్లు, ఉపదేశిలు, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి

కుక్కునూరు: ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ చట్టా లను పటిష్టంగా అమలు చేయాలని ఆదివాసీ సం క్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు కాకి మధు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని రెడ్డిగూడెం గ్రామంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ సమావేశం కూరం సంజీవరావు అధ్యక్షతన జరిగింది. ఈ నెల 28న అరకువ్యాలీలో తలపెట్టిన ఏఎస్‌పీ రాష్ట్ర స్థాయి సమావేశాలను విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాన్ని విడుదల చేశారు. ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను, నాయకులు పాల్గొన్నారు.

పరమేశ్వరా.. పాహిమాం



ద్వారకాతిరుమలలో పల్లకిలో ఊరేగుతున్న శివపార్వతులు



జంగారెడ్డిగూడెంలో శివ కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం



తడికలపూడిలో విశేషాలంకరణలో గాంగేశ్వర స్వామి

ద్వారకాతిరుమల: క్షేత్రపాలకునిగా విరాజిల్లుతోన్న శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామివారి ఆలయంలో శివయ్యకు మహన్యాసపూర్వక రుద్రాభిషేకం, లక్ష బిల్వార్చన, జ్యోతిర్లిం గార్చన, హంసవాహన పల్లకీపై తిరువీధి సేవలను సోమవారం కన్నుల పండువగా నిర్వహించారు. కార్తీక మాసం లో ఆఖరి సోమవారం, అందులోను మాసశివరాత్రి పర్వదినం కావడంతో ఈ వేడుకలను అత్యంత వైభవంగా జరిపారు.

స్వామివారికి రుద్రాభిషేకం

కామవరపుకోట: కార్తీక మాసం, మాస శివరాత్రి సందర్భంగా తడికలపూడిలోని గాంగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం స్వామి, అమ్మవార్లకు శాంతి కళ్యాణం, గణపతి పూజ, కలశ స్థాపన, మండపారాధన, రుద్రాభిషేకం, బిల్వార్చన, రుద్ర హోమం, నిర్వహించారు. అనంతరం సాయంత్రం లక్ష దీపో త్సవం జరిపారు. ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

టి.నరసాపురం: కార్తీకమాసం చివరి రోజు సోమవారం సంద ర్భంగా మండలంలోని శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. టి.నరసాపురం కాశీ విశ్వేశ్వర ఆలయంలో ఆదివారం సాయంత్రం నందీశ్వరునికి పలు రకాల పూజా ద్రవ్యాలతో రుద్రాభిషేకం, బిల్వార్చన, మహా నీరాజనా కార్య క్రమాలు నిర్వహించారు. సోమవారం కాశీ విశ్వేశ్వర ఆలయం, మక్కినవారిగూడెం చంద్రశేఖర స్వామి ఆలయం, రాజుపోతేప ల్లి, మల్లుకుంట శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

పోలవరం రూరల్: ప్రగడపల్లి గ్రామంలోని షిర్డీ సాయిబాబా ఆలయం వద్ద బెజవాడ గోపి ఆధ్వర్యంలో కార్తీక అన్నసమా రాధన నిర్వహించారు. ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి హాజరై బాబాను దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు.

జంగారెడ్డిగూడెం: పట్టణంలోని విజయదుర్గ అమ్మవారి ఆల యంలో ఆఖరి కార్తీక సోమవారం సందర్భంగా శివ కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో లక్షదీపోత్సవం జరిపారు. ఈకార్యక్రమాల్లో ట్రైనీ డీఎస్పీ బి.దివ్యతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. విశ్వ శాంతిని కోరుతూ స్థానిక పేరంపేట రోడ్డులో గల శివాలయం వద్ద లక్ష బిల్వార్చన నిర్వహించినట్లు ప్రాంతీయ బ్రాహ్మణ పరి షత్ అధ్యక్షుడు చిలుకూరి సాయిబాబా తెలిపారు. ఈ సం దర్భంగా వేదగాయత్రి పురోహిత సంఘ అధ్యక్షుడు గరిమెళ్ళ భాస్కర శాస్త్రి, కార్యదర్శి వేమూరి బాల నాగేంద్ర కుమార్ శాస్త్రిలను ఘనంగా సన్మానించారు.